



Kalam's Institute of youth excellence is a Youth Transforming Mission to fulfil the Dr. A. P. J. Abdul Kalam Vision and Mission. Ace Engineering College in Collaboration with **KIYE** organised a one-day Career Enhancement Programme in ACE Engineering college on 06-05-2023.A total of 1200 students from 10 Engineering Colleges Participated in the Programme. Students are enlightened with broader aspects of career planning and entrepreneurship. The chief guest, Scientific advisor to Raksha Mantri Dr.G. Sateesh Reddy spoke about mind management, enhancement of creative skills with simple techniques and given day to day live examples. Special guest Dr.S. Somanth secretary Department of Space & Chairman ISRO gave valuable input about how to enhance skill in Advanced technologies and global Opportunities.

Eminent Guests for the programme are :

1.A. Gopi Raja, CEO Fopple Drone Tech Private Limited, addressed regarding what can we give to Society, Purpose of Dreaming Big and achieving it.

2.Dr.U. Raja Babu, Director Research IMARAT, spoke about purpose of Life Mission and Vision.

3.Dr. Raja Singh Annadurai, Project Director Brahmos discussed regarding 21$^{st}$ century Skills.

4.Jhannavi, Analog Astronaut, Scientist Astronaut

5.Dr.P. RadhaKrishnan, Chairman and Managing Director BDL

6.Pavan kumar Chandana,Founder and CEO,SkyRoot Aerospace Limited

7.Dr.B. S Murthy,Director,IIT Hyderabad

8.Dr.P. Shiva Prasad,Director Young Laboratories-DRDO

9.Dr.S. Nagendra Babu, Executive Director Unistring Tech Solutions Private Limited.











సూర్య
www.suryaa.com
07 May 2023 - Page 7

# పరిశోధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా మన పాత్ర కీలకం: డాక్టర్ సతీష్ రెడ్డి




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 06): ప్రపంచ సాంకేతికతలో భారతదేశం ముందుందని ఇరుదేశాలు మన దేశాన్ని సహాయం కోరుతున్నాయని రక్షణ శాఖ మంత్రి సలహాదారుడు డాక్టర్ సతీష్ రెడ్డి అన్నారు. ఘట్ కేసర్ మండలంలోని ఏస్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో కలామ్స్ ఇనిస్ట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సెలెన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్స్పైర్ హైదరాబాద్ వన్డే కెరీర్ అచీవ్మెంట్ ప్రోగ్రామ్ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సతీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం ఆలోచనల్లో భారతదేశాన్ని చూడాలన్నారు. నేడు సాంకేతిక రంగంలో భారతదేశం స్వయం సమృద్ధిగా మారిందని అన్నారు. ప్రపంచంలోనే సాంకేతికతలో దేశం ముందుందని, సుమారు 100 దేశాలు పైగా భారతదేశాన్ని రక్షణ విభాగంలో సహాయం కోరుతున్నాయని తెలిపారు. కలాం ఆశయాలు, ఆలోచనలు, ఆచరణలు దేశాన్ని ఈ స్థాయిలో నిలబెట్టాయని అన్నారు. 2016లో భారతదేశంలో కేవలం 460 స్టార్టాప్ కంపెనీలు ఉండగా, నేడు 90000 స్టార్టప్ కంపెనీలు ఉన్నాయన్నారు. యువత సాంకేతిక రంగం వైపు దూసుకుపోతుందన్నారు. గ్లోబల్ థింకింగ్ పెరిగిందని, అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ లో యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏస్ గ్రూప్ అధినేత గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపల్ బి ఎల్ రాజు, కేఐవైఇ ఫౌండర్ నరేష్, ఇండియన్ ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ బి ఎస్ మూర్తి, బీడీఎల్ చైర్మన్ మేనేజ్మెంట్ డైరెక్టర్ డాక్టర్ పి రాధాకృష్ణ, బ్రహ్మోస్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రాజాసింగ్ తుంగ ద్రోహై, యుటిఎస్ ప్రై సొల్యూషన్స్ డాక్టర్ ఎస్ నాగేంద్రబాబు, స్కై రూటు సీఈవో పవన్ కుమార్, ధ్రువ స్పేస్ కో ఫౌండర్ అబ్బయ్య, సీఈవో పోపిల్ డ్రోన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ డ్రోన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
E-PAPER

# పరిశోధన రంగంలో భారత్ కీలకం



సదస్సులో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ మాజీ చైర్మన్ డాక్టర్ సతీశ్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మే 6 : ప్రపంచ సాంకేతికతలో భారతదేశం ముందున్నదని, ఇతర దేశాలు మన దేశాన్ని సహాయం కోరుతున్నాయని డీఆర్‌డీఏ మాజీ చైర్మన్, రక్షణ శాఖ మంత్రి సలహాదారు డాక్టర్ సతీశ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంకుషాపూర్‌లో ఉన్న ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో కలామ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్-హైద్రాబాద్ వన్ డే కేరీర్ అఛీవ్‌మెంట్ ప్రోగ్రాం శనివారం జరిగింది. కలాం ఆలోచనల్లో భారతదేశాన్ని చూడాలని, నేడు సాంకేతిక రంగంలో భారతదేశం స్వయం సమృద్ధిగా మారిందన్నారు. 2016లో భారతదేశంలో 460 స్టార్టప్ కంపెనీలు ఉండగా నేడు 90 వేలు ఉన్నాయన్నారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్‌లో యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏసీఈ గ్రూప్ అధినేత గోపాలకృష్ణ మూర్తి, ప్రిన్సిపాల్ బీఎల్ రాజు, కేఐవైఈ ఫౌండర్ నరేశ్, ఇండియన్. ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తి, ఆయా కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

Co-Ordinator PRINCIPAL